



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 22, ఫిబ్రవరి 2026

- రాజకీయాల్లో తండ్రి మాజీ మంత్రి, స్వర్గీయ కోనేరు బాటలోనే ...
- ఎన్నికల్లో సత్తా చాటిన కోనేరుచిన్న

## కార్పొరేషన్ ఎన్నికల్లో చక్రం తిప్పిన
# కాంగ్రెస్ నేత" కోనేరు"





2 లో..



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయంలో చక్రం తిప్పిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ( చిన్ని) అహర్నిశలు కృషిచేసి సత్తా చాటారన్న ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహచర్యంలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం వినలేని కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షంవ్యక్తం చేస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికలలో సత్తా చాటిన "కోనేరు".

## గ్రామాలను ఆదర్శవంతంగా
# తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామాలలో సర్పంచ్ లు సుపరిపాలన అందించాలి
- ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు
- డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



2 లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో న్యూస్**

గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.



## తండ్రి బాటలోనే..
# తనయుడు

- క్రీడలపై ఫోకస్ పెట్టిన రాహుల్
- భారీగా నిధులు వెచ్చింపు
- క్రీడా పరికరాలు కొనుగోలు
- గిరి బిడ్డలు క్రీడల్లో రాణింపు
- సత్ఫలితాలిస్తున్న పీవో రాహుల్ చర్యలు

2 లో..

**భద్రాచలం ఆర్ సి సూర్య (మే జర్ న్యూస్):**-నాన్న వ్యాయామ ఉపాధ్యాయులు. అందుకేనేమో కాబోలు తనకు కూడా నాన్న పోకడలే వచ్చాయి. క్రీడలు అంటే మహా ఇష్టం. గిరి బిడ్డలను ఛాంపియన్లలను చేయాలన్నది ఆయన కల.అందుకే మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారు.క్రీడా ప్రగతికి కంకణ బద్ధులై కర్తవ్య సాధనకకై కదం తొక్కుతున్నారు. తాను ఆటలాడుతూ...బడి పిల్లలను ప్రోత్సహిస్తున్నారు. గిరిజన సమగ్ర అభివృద్ధిలో నూతన ప్రయోగాలతో ఇప్పటికే తన మార్కు చూపించిన భద్రాచలం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ క్రీడాభివృద్ధికి సైతం పూనుకోవటంతో గిరిజన విద్యాసంస్థల్లో క్రీడా వికాసం పరిఢవిల్లుతోంది

## మధిర హైకేర్ హాస్పిటల్లో
# అరుదైన శస్త్రచికిత్స విజయవంతం



- అధునాతన లాపరోస్కోపిక్ విధానంలో శస్త్రచికిత్స చేసి గాల్ బ్లాడర్ నుండి
- 300కి పైగా రాళ్లు తొలగింపు
- హై కేర్ హాస్పిటల్ ప్రధాన వైద్యులు డాక్టర్ జంగా నవీన్ రెడ్డి



2 లో..

**మధిర, సూర్య మేయర్ న్యూస్:** మధిర లోని హైకేర్ హాస్పిటల్ శస్త్రచికిత్సా బృందం మరో వైద్య మైలురాయిని అధిగమించింది. తీవ్రమైన గాల్బ్లాడర్ రాళ్ల సమస్యతో బాధపడుతున్న ఒక వ్యక్తి అధునాతన లాపరోస్కోపిక్ విధానంలో శస్త్రచికిత్స చేసి 300కి పైగా రాళ్లను విజయవంతంగా తొలగించి ప్రాణాలను కాపాడారు.రోగికి సమగ్ర పరీక్షల అనంతరం గాల్ బ్లాడర్ లో అధిక సంఖ్యలో రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.దీంతో శస్త్రచికిత్స కష్టతరంగా మారింది. వైద్యుల బృందానికి ఇదొక పెద్ద సవాల్ గా మారింది. కానీ, అన్ని సవాళ్లను అధిగమించి సర్జికల్ బృందం గాల్బ్లాడర్ లోని రాళ్ళను తొలగించడంలో సక్సెస్ అయ్యారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో చక్రం తిప్పిన కాంగ్రెస్ నేత" కోనేరు"

- రాజకీయాల్లో తండ్రి మాజీ మంత్రి, స్వర్గీయ కోనేరు బాటలోనే ...
- ఎన్నికల్లో సత్తా చాటిన కోనేరుచిన్న



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొత్తగూడెం కార్పొరేషన్ లో ఇటీవల జరిగిన ఎన్నికలలో తనకు అప్పగించిన దాదాపు 12 మంది అభ్యర్థులకు గాను 10 మంది అభ్యర్థులను మెజారిటీతో గెలిపించుకొని పార్టీలో తన పట్టును నిలుపుకున్నారు. మాజీ మంత్రి స్వర్గీయ కోనే నాగేశ్వరావు కు కొత్తగూడెం నియోజకవర్గంతొ పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న రాజకీయ పరిచయాలను కొనసాగిస్తూనే కాంగ్రెస్ పార్టీలో తన పట్టు నిలుపుకున్నారు. పార్టీ ఏదైనాప్పటికీ మాజీ మంత్రి కోనేరు తనయుడిగా చిన్ని పార్టీలో ముందుకు సాగుతూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో సైతం తనదైన ముద్ర వేసుకోవడమే కాకుండా నిలుపుకుంటున్నారని చెప్పక తప్పదు. కార్పొరేషన్ కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కోనేరు కింది ఎలాంటి హడావుడి, ఆర్భాట లేకుండా పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్ ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించి తన అనుకున్న పదిమంది కార్పొరేటర్లును గెలిపించుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల్లో కోనేరు చిన్ని తనదైన ముద్ర నిలుపుకున్నారని వ్యాఖ్యానిస్తున్నాయి. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య పొత్తు విఫలం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కోనేరు చిన్ని తన భుజస్కంధాలపై వేసుకొని ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. అయితే కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్కు చేరి 22 మంది కార్పొరేటర్లు విజయం సాధించిన విషయం పాఠకులకు విధితమే. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యాక కొత్తగూడెం కార్పొరేషన్ కు తొలి మేయర్ గా సిపిఐ పార్టీకి చెందిన కార్పొరేటర్ మేయర్ గా ఎందుకు చేయడం జరిగింది. అలాగే డిప్యూటీ మేయర్ ఎంపికలో కీలక పాత్ర పోషించిన కోనేరు సత్యనారాయణ(చిన్ని) తన సత్తా చాటినట్లు కోనేరు వర్గీయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ ఓట్ బ్యాంకు ఉన్నప్పటికీ 60 సీట్లలో 22 సీట్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీ గెలుపు బాటన పయనించటం చర్చనీయాంశంగా మారింది. నాయకత్వం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోలేక మరో పది సీట్లు చేజార్చుకున్నట్లు తెలియవస్తోంది. అయితే నియోజకవర్గంలో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న కోనేరు చిన్ని ముక్కుసూటి మనిషిగా,అభివృద్ధిని పరుగులు పెట్టించిన నాయకుడిగా పేరుగాంచిన మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు రాజకీయ వారసత్వం అందుపుచ్చుకొన్నారని పలు రాజకీయ పార్టీల విశ్లేషకులు పేర్కొంటున్నారు. అంతేగాక పార్టీని,తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కోనేరు సత్యనారాయణ(చిన్ని) కృషి ఎంతగానో ఉన్నట్లు తెలియవస్తున్నది.కొత్తగూడెం కార్పొరేషన్ లో కోనేరు చిన్నికి పూర్తి బాధ్యతలు అప్పగించినట్లయితే మరో 10 సీట్లు గెలిచి మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ కూడా కాంగ్రెస్ పార్టీ దక్కించుకునే అవకాశం ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ సందర్భంగా వారికి పలు డివిజన్ల నుండి గెలుపొందిన అభ్యర్థులు,జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం మేము కూడా మీతో సహకరిస్తామనిహామీస్తనే నీ వెంటే మేముంటాం అంటూ ముందుకు వస్తున్నారు. అందులో భాగంగా ఆయన ముఖ్య అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు కోనేరు చిన్ని ని వారి నివాసంలో కలిసి వారికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో కనీసం నియోజకవర్గస్థాయిలో ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినట్లయితే రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ పథంలో ముందుకు నడిపిస్తారని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# తండ్రి బాటలోనే తనయుడు

**–క్రీడా ప్రగతికి పిఓ ఫోకస్ ...**

భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ ఐఏఎస్ తండ్రి వ్యాయామ ఉపాధ్యాయులు. దీంతో చిన్నప్పటినుంచి రాహుల్ పై క్రీడా ప్రభావం పడింది. తనకు కూడా క్రీడలు అంటే మహా ఇష్టం కావడంతో ఇప్పటికీ తాను ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రతీరోజు ఆటలాడటం మాత్రం మానరు. స్వతహాగా క్రీడాకారుడు కావడంతో గిరిజన విద్యా సంస్థల్లో కూడా క్రీడా ప్రగతికి పిఓ రాహుల్ పూనుకున్నారు. ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 2024-2026 విద్యా సంవత్సరాలలో గిరిజన విద్యార్థుల క్రీడాభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చారు.ట్రైబల్ వెల్ఫేర్ క్రీడా పాఠశాలలు కచనపల్లి, కిన్నెరసానిలకు 2024వ సంవత్సరంలో రూ.22,00,538 విలువైన క్రీడా పరికరాలు కొనుగోలు చేసి వారికి అందించారు.ఆశ్రమ పాఠశాలలకు రూ.11,65,001, భద్రాచలం వికాసం పాఠశాలకు రూ.6,4,050 నిధులను వెచ్చించి విలువైన క్రీడా పరికరాలు అందించారు.పిఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వివిధ పాఠశాలలకు రూ. 34,29,589 క్రీడా పరికరాలు కొనుగోలు చేసి గిరి బిడ్డలకు అందుబాటులో ఉంచడం గమనార్హం.ఈ క్రీడా పరికరాలు గిరిజన బాలబాలికలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి.

**–గిరి బిడ్డలు చాంపియన్లుగా...**



గిరిజన విద్యాలయాల్లో అందుబాటులో క్రీడా పరికరాలు ఉండటం, పిఓ నిత్యం క్రీడలపై దృష్టి సారించిన నేపథ్యంలో గిరిజన విద్యార్థినీ,విద్యార్థులు క్రీడల్లో విశేషంగా రాణిస్తూ ఉండటం గమనార్హం. 2024 నవంబర్ 5,6,7 తేదీలలో ఉట్నూర్ నిర్వహించిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలు మరియు 2026 జనవరి 7,8,9 తేదీలలో ఏటూరు నాగారంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలలో భద్రాచలం ఐటిడిఏ రెండుసార్లు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించటం విశేషం.ఈ సంవత్సరం హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, రెజ్లింగ్, టెన్నికాయిట్,హాకీ వంటి క్రీడలకు కూడ అవసరమైన పరికరాలు ఏ.హెచ్.ఎస్ పాల్వంచ, పార్కల గండి,ఉప్పుసాక, బొజ్జయిగూడెం, రేగళ్ల తండా, భద్రాచలం, ఆర్లగూడెం, కే. రేగుపల్లి, కమలాపురం, ఏ.జి.హెచ్.ఎస్ ఉప్పుసాక, కేజీబీహెచ్.ఎస్ పెద్ద మెడిసి లేరు, ఏ.జి.హెచ్.ఎస్ అంకంపాలెం, గౌరారం, కేవన్ పురం, గొల్లగూడెం పాఠశాలలకు క్రీడా పరికరాలు అందించడం ద్వారా విద్యార్థిని,విద్యార్థులు గుజరాత్లో జరిగిన జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో విగ్నేష్ రేగల్ల తండ మరియు హాకి విభాగములో సుగుణ గౌరారం న్యూఢిల్లిలో పాల్గొని మెడల్స్ సాధిస్తూ ప్రతిభను చాటారు. గతంలో లేని ఈ క్రీడలను సైతం ఏజెన్సీలో పిఓ ప్రోత్సహించడానికి ముందుకు రావడం గమనార్హం.

**–క్రీడాకారుడిగా, క్రీడలను ప్రోత్సహిస్తూ ...**

భద్రాచలం ఐటిడిఏ పి.ఓ బి.రాహుల్ ఐఏఎస్ క్రీడాకారుడిగా కూడా రాణిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ ఐఏఎస్ బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్. ప్రతిరోజు ఖాళీ సమయంలో ప్రాక్టీస్ చేస్తుంటారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియంలో కూడా క్రికెట్ తో పాటు అనేక క్రీడలను పిల్లలు ఆడుకునేందుకు అనేక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. బాల్ బ్యాడ్మింటన్,షటిల్ కోర్ట్ లను కూడా ఏర్పాటు చేశారు.ఐటీడీఏ ప్రాంగణంలో జరిగిన అవుట్ డోర్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో పివో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయులు,ఉద్యోగులకు కిన్నెరసాని క్రీడా మైదానంలో జరిగిన క్రీడలలో పిఓ పాల్గొని బహుమతులు గెలిచారు. భద్రాచలంలోని శ్రీ సీతారామ క్లబ్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడలలో పాల్గొని బ్యాట్మెంటన్ లో మొదటి బహుమతి, లాన్ టెన్నిస్ లో రెండవ బహుమతి గెలుపొందారు. తన తండ్రి పిడి కావడంతో చిన్నప్పటి నుంచి వివిధ క్రీడలపై అవగాహన ఉండటంతో,గిరిజన విద్యార్థినీ విద్యార్థులను చదువుతోపాటు వివిధ క్రీడలలో నిష్ణాతులు చేయడానికి పాఠశాలలకు ఆకస్మిక తనిఖీకి వెళ్ళినప్పుడు ప్రత్యేక సందర్భాలలో పిల్లలతో క్రీడలలో పాల్గొని వారిని ఉత్తేజపరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గిరి బిడ్డలు రాణించేందుకు తన వంతు ప్రోత్సాహం అందజేస్తున్నారు..



# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లకు పెద్ద బాధ్యత ఉంటుందని, రాబోయే 5 సంవత్సరాల పాటు బాధ్యత బాగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్పంచ్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యచరణపై ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. పంచాయతీ కనీస బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తే, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ అన్నారు. గ్రామ పారిశుధ్యం పరిశీలించి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పనితీరు చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉంటుంది అనే అంశాన్ని సర్పంచ్ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మన గ్రామాలను దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పంచాయతీ పాలనపై సర్పంచ్ పట్టు సాధిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా సాధ్యం అవుతుందని అన్నారు. ఆర్థిక సంఘం నిధులు 33 కోట్ల రూపాయలు జిల్లాలో గ్రామ పంచాయతీ లలో జమ అయ్యాయని, వీటిలో 20 కోట్ల రూపాయలు గ్రామాలలో పారిశుద్ధ్య, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి టైడ్ గ్రాంట్ నిధులు, 13 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఉన్నాయని, మార్చి 31 వరకు మరిన్ని నిధులు జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

ఆర్థిక సంఘం నిధులను దుబారా చేయకుండా సక్రమంగా వాడుకునేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడం వంటి పనులు కూడా అభివృద్ధి అవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు కూడా సరిగా అవుతుందో లేదో దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి రాంబాబు, అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)

మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సున్నం జయంత్ ( 22), అవివాహితుడు సమీపంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.గతంలో ఆయన తండ్రి వాహన ప్రమాదంలో మరణించగా, తల్లి వేరుగా వెళ్లిపోవడంతో జయంత్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని బంధువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మనోవేదనతోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు తెలిపారు.సమాచారం అందుకున్న అశ్వాపురం సీఐ గూడ అశోక్ రెడ్డిఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మధిర హైకేర్ హాస్పిటల్లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

తద్వారా హై కేర్ హాస్పిటల్ తన అధునాతన వైద్య సేవల్లో విశేష ఘనతను సాధించింది.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను లాపరోస్కోపిక్ సర్జన్ డా. వెంకట్, అనస్థీషియా మరియు క్రిటికల్ కేర్ నిపుణుడు డా. సుబ్రహ్మణ్యం మరియు హై కేర్ వైద్య బృందం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యంగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా హై కేర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డా. నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నతమైన ప్రమాణాలతో క్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించడంలో హై కేర్ హాస్పిటల్ ఎప్పుడూ ముందుంటుందని, ఆధునిక సాంకేతికతతో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమని తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 22, ఫిబ్రవరి 2026

# గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అశ్వారావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు ఈ నెల 17 నుండి 21 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారు. సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు, బాధ్యతలను సముచితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, బడ్జెట్ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుధ్యం, సామాజికాభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, శుద్ధి త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు .కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్నింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువుల రవాణా

ఉ కేసు నమోదు చేసిన సీఐ



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) – మణుగూరు ప్రాంతం నుండి అశ్వాపురం వైపు శుక్రవారం తెల్లవారుజామున అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. సుమారు 12 పశువులను వాహనంలో ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, స్వాధీనం చేసుకున్న పశువులను పాల్వంచ గోశాలకు తరలించినట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు.

## అమ్మవారిపల్లిలో ఎల్అండ్‌టి ఐరన్ చోరీ యత్నం

-ట్రాక్టర్ ని స్వాధీనం చేసుకున్న సీఐ





అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని అమ్మవారిపల్లి గ్రామంలో చోరీ యత్నం కలకలం రేపింది. (ఎల్అండ్‌టి) కంపెనీకి చెందిన ఐరన్ సామగ్రిని అక్రమంగా ట్రాక్టర్‌లో తరలిస్తుండగా సెక్యూరిటీ సిబ్బంది పట్టుకుని వాహనాన్ని అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామానికి చెందిన నేలపట్ల రవీంద్రారెడ్డి ట్రాక్టర్‌లో ఐరన్ లోడ్ చేసి తీసుకెళ్తుండగా అనుమానం వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేసి పట్టుకున్నారు. సుమారు రూ.80,వేలు విలువైన ఐరన్ సామగ్రి చోరీకి యత్నించినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ ఘటనలో సెక్యూరిటీ సిబ్బంది ప్రసాద్, లక్ష్మారెడ్డి ప్రోత్సాహం కూడా ఉన్నట్లు సమాచారం వెలువడుతోంది. ఈ అంశంపై కూడా సమగ్ర విచారణ జరుపుతామని పోలీసులు తెలిపారు. సెక్యూరిటీ మేనేజర్ జయంతో చక్రవర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన సింగరేణి ఉద్యోగులు



ఇల్లందు సూర్య ఆర్ సి, (మేజర్ న్యూస్)– 2025 డిసెంబర్ లో జరిగిన గ్రామపంచాయతీల ఎన్నికల్లో విధులు నిర్వహించిన సిబ్బంది డ్యూటీ ని ఆన్ డ్యూటీ గా పరిగణించడంతో హర్షం వెలిబుచ్చారు. తొలుత యజమాన్యం ఏమి సమాధానం చెప్పకపోవడంతో ఏఐటియుసి గుర్తింపు సంఘం యాజమాన్యంతో పలుమార్లు చర్చించడం వలన ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి ఆన్ డ్యూటీ ఇస్తు యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసిందని ఏఐటిసి ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ తెలిపారు. ఏఐటియుసి కృషి ఫలితంగా ఎలక్షన్ విధులు నిర్వహించిన సిబ్బందికి ఆన్ డ్యూటీ మాస్టర్ వచ్చిందని, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కు,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య కు, ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పిసి పిట్ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు, పిట్ సహాయ కార్యదర్శి షేక్ హుసేన్, పాప రావు, రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ పథకాలను సద్వినియోగం చేసుకోండి

–మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025–26 ఆర్థిక సంవ త్సరంలో మైనార్టీల కోసం రెండు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టినట్లు మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు టీజీఓబీఎంఎంఎస్ పోర్టల్ లో మార్చి 1వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న ముస్లిం, బౌద్ధులు, సిక్కులు, పార్శీలు, జైనులు స్వయం ఉపాధి పొందేందుకు గానూ ఈపథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ స్కూటర్ పథకం యూనిట్ విలువ రూ. 1.50లక్షలని,సబ్సిడీ రూ. 1.20 లక్షలు, అభ్యర్థి వాటా: రూ. 30వేలు ఉంటుందన్నారు. అర్హతలు ఆధార్, ఫుడ్ సెక్యూరిటీ కార్డుతో పాటు వయసు 21 నుంచి 40 సంవత్సరాలు ఉండాలి. పాన్కార్డు, ఆర్టీఏ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2లక్షల లోపు ఉండాలన్నారు. అదేవిధంగా తురకకాశి పథకం ,యూనిట్ విలువ రూ.60,000(రూ.10వేలు టూల్కిట్స్, రూ.50వేలు జనరేటర్). దీనికి అభ్యర్థి తురక కాశి ముస్లిం అయి ఉండాలని ఆధార్, ఫుడ్ సెక్యూరిటీ కార్డుతో పాటు వయసు 21 నుంచి 55 సంవత్సరాలు తప్పనిసరన్నారు. తురకకాశి ముస్లిం ధ్రువీకరణ పత్రం కమ్యూనిటీ అసోసియే షన్ వారు ధ్రువపరచినది అందించాలన్నారు. ఇతర సమాచారం కోసం 8520860785 కు సంప్రదించాలని సూచించారు.

# ఆళ్లపల్లి మండలంలో పెద్దపులి అలజడి !

-చింతల గుంపు వెస్ట్ బీట్ పరిధిలో పులి సంచారం
- అనంతోగు వైపు వెళ్లినట్లుగా అనుమానాలు
-అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అటవీశాఖ అధికారులు హెచ్చరిక





ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )-ఆళ్లపల్లి మండలంలో పెద్దపులి సంచారంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ సమీపంలోని చింతల గుంపు వెస్ట్ బీట్,పెద్ద వెంకటాపురం ప్రధాన రహదారిపై మార్గమధ్యలోని పెద్దపులి పాద ముద్రలు కనిపించడంతో వెంటనే గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సెక్షన్ ఆఫీసర్ సురేష్,అటవీశాఖ సిబ్బందితో ఆ గ్రామానికి చేరుకొని అటు చుట్టుపక్కల గాలింపు చర్యలు చేపట్టి రహదారిపై ఉన్న పాద ముద్రలు సేకరించారు.అనంతోగు వైపు పెద్దపులి వెళ్లినట్లుగా అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి అటవీ శాఖ రేంజర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ...ఆయా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అడవుల దగ్గరకు ఉన్న వ్యవసాయ భూముల బాధిత పొలం పనులకు వెళ్లే రైతులు పశువుల మేకల కాపరులు అడవి మార్గంలో ఒంటరిగా ప్రయాణం చేసేవారు అటవీ ఉత్పత్తులు సేకరించేవారు అటవీ ప్రాంతానికి వెళ్లరాదని సూచించారు. పులి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే అటవీశాఖకు సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు తెలిపారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.






టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన 293 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య శనివారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. పేదవారి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రజాప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలందరికీ ఉచిత విద్యుత్, ఫ్రీ బస్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. టేకులపల్లి మండలంలో ప్రజారవాణాకు ఇబ్బంది కలగకూడదనే ,ఉద్దేశంతో రాంపురం, కిష్టారం, మొక్కం పాడు తదితర గ్రామాల్లో బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, రేషన్ కార్డు , ఇల్లు కట్టించలేదని విమర్శించారు. ఏప్రిల్ నెలలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. టేకులపల్లి మండలంలోని రొళ్లపాడు, తడికలపుడి ప్రాంతాలను ప్రజా విహార ప్రాంతాలుగా మార్చేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.ప్రజలకు మంచి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లంకపల్లి .వీరభద్రం, ఎంపీడీవో .మల్లేశ్వరి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, స్థానిక సర్పంచ్ పూల్ బంతి రవి నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగిలాల్ నాయక్, పలు గ్రామాల సర్పంచులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల నందు108 అంబులెన్స్ వాహనాన్ని శనివారం భద్రాద్రి జిల్లా సమన్వయకర్త సతీష్ తనిఖీ చేశారు. వాహనంలో పరికరాలు, బిపి ఆపరేటర్, స్టెతస్కోప్, గ్లూకోమీటర్, థర్మామీటర్, పురుగుల మందు సేవించిన వారి చికిత్స కోసం సెక్షన్ ఆపరేటర్, గుండెపోటు బాధితులకు ఏఈడీ పరికరం, ఆక్సిజన్ రోడ్డుప్రమాద బాధితుల కోసం, లేవలేని స్థితిలో ఉన్నవారికి స్ట్రెక్చర్, స్కూప్ స్ట్రెక్చర్, స్పైయిన్ బోర్డ్ వీలు చైర్ పలు పరికరాలను పరిశీలించి మౌలిక పరికరాలన్నీ 108 అంబులెన్స్ వాహనంలో ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరిని ఆస్పత్రి చేర్చేవరకు పరికరాలతో ప్రాథమిక చికిత్స అందిస్తారని, జిపిఎస్ అధునాతన సాంకేతికతో అన్నిఅంబులెన్స్ లోని ట్యాబ్ సైతం అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి రూట్ మ్యాప్ ద్వారా రోగిదగ్గరకి తక్కువ సమయంలో వెళ్లడానికి రోడ్డుప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్లో 10-15 నిమిషాల్లో వైద్యకు చేర్చడానికి ఎంతో దోహపడుతుందని పేర్కొన్నారు.వేసవికాలంలో అనేక మంది విరోచనాలు వాంతులు,పలురకాల వ్యాధుల బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా108 అంబులెన్స్ వాహనాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, మండలంలో 24 గంటలు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా 108 సిబ్బందికి మెరుగైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి అంబులెన్స్ సిబ్బంది పైలెట్ పరమ సునీల్ కుమార్, శ్రీహర్షి, ఈఎంటీ భాగ్యమ్మ, ఆకాష్, జిల్లా వాహన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గుడిపాడు ఆలయ ప్రతిష్ట ఊరేగింపు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) మండల పరిధిలోని గుడిపాడు స్వామివారి ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది. పెద్దమ్మతల్లి ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు, అనంతరం మార్కెట్ ఏరియా మీదుగా నటర్జెంటర్,అంబేద్కర్ సెంటర్,దమ్మపేట సెంట్రే మీదుగా శ్రీనివాసకాలనీ లో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గుడిపాడు స్వామివారి ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించారు.

## పాత్రికేయుడ్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)**

మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తూము సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ లో గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు.ఆయనను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు రెడ్డి మహేష్, గద్దల ఏడుకొండలు, బచ్చలకూరి వెంకట్, పగడాల వెంకటరెడ్డి, మండల విజయకుమార్, కొడాలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు తొక్కని మధుసూదన్ రెడ్డి, మట్ట వీరభద్ర రెడ్డి, ఓరుగంటి రమేష్ తదితరులు హాజరయ్యారు.

## గుడివాడ కుటుంబాన్ని పరామర్శించఎమ్మెల్యే కోరం

ఇల్లందు సూర్య ఆర్సీ (మేజర్ న్యూస్)-ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జగదంబ సెంటర్ షాలిమార్ హెయిర్ స్టైల్స్ యజమాని గుడివాడ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పి, ఏ సమస్య వచ్చిన తనను సంప్రదించవలసిందిగా కోరారు. వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ భద్రం, స్థానిక వార్డు కౌన్సలర్ ఉల్లింగ విజయలక్ష్మీ, సతీష్ తదితరులు ఉన్నారు.



# క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్టేట్ మీట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ మీట్ జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాల్ బ్యాట్మెంటన్, ఆర్చరీ క్రీడలకు సంబంధించి జిల్లాలలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన క్రీడాకారులు నేడు ఖమ్మంలో రాష్ట్ర స్థాయి మీట్ లో పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు చేరుకున్న క్రీడాకారులకు



కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో స్టేట్ మీట్ లో పాల్గొనాలని, గెలుపోటములు మన చేతులలో ఉండవని, మన చేతిలో ఉన్నంత వరకు ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, క్రీడాకా రుల్లో ప్రతిభను వెలికితీయడానికి సీఎం పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. అద్భుత ప్రతిభ కనబరిచి ఖమ్మం కు పేరుతేవాలని మేయర్ తెలిపారు.అనంతరం రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలలో విజేత లకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మెడల్స్, సర్టిఫికేట్ లను ప్రధానం చేశారు. క్రీడా జెండాను ఎగురవేసి ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు బాల్ బాడ్మింటన్ కలెక్టర్ ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టి. సునీల్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్ట శంకరయ్య, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. సురేష్, కార్యదర్శి బి. శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్







యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ కె. నవీన్, బ్లూమింగ్ మిందాస్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి క్రిస్టోఫర్, ఎస్ జిఎఫ్ కార్యదర్శి రామారావు, సంయుక్త కార్యదర్శి ఆదర్శ్, చిన్ని, క్రీడాకారులు భూక్యా ఉమ, ఉపేందర్, భూక్యా గోపి, శశికళ, బయ్య నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌కు జోరుగా మిర్చి రాకడ

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
గ్రామాల్లో మిరపతోటల్లో కోతలు ఊపందుకోవటంతో తేజ రకం ఎండుమిర్చి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ఇటీవల కాలంలో భారీగా తరలివస్తుంది. ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్గొండ ,ఆంధ్రలోని గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల నుంచి రైతులు సరుకును భారీగా తెస్తున్నారు. ఇటీవల కాలంలో రెండు రోజులు వరుసగా,32000, 35000 మరో రోజు 40,000 బస్తాలు మార్కెట్కు రావడంతో అధికా రులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు ముందు ముందు ఇంకా భారీగా వచ్చే అవకాశం ఉండటంతో అప్రమత్తమై తగు ఏర్పాట్లు చేస్తున్నారు. గరిష్ట ధర 19 వేలు,నమూనా ధర 17000 కనిష్ట ధర 14 వేల వరకు పలుకుతుంది. తాలురకం గరిష్టంగా 12000 కనిష్టంగా 10000 పలుకుతుంది. ధరలు మరి ఎక్కువ కాకుండా అలాగని తక్కువ కాకుండా మధ్యే మార్గంగా, కాస్త ఆశాజనకంగా ఉన్నాయి. విదేశాల నుంచి ఆర్డర్ లేకపోయినా గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం ధరలు కొంతవరకు మెరుగ్గానే ఉన్నాయి. ఖమ్మం నుంచి చైనా, థాయిలాండ్ మలేషియా, బంగ్లాదేశ్ తదితర దేశాలకు వ్యాపారులు ఆర్డర్ పై ఎగుమతి చేస్తారు. గతేడాది సీజన్లో మిర్చి ధర 14000 పలికింది దీంతో తక్కువ ధరకు సరుకు వస్తుందని ఉద్దేశంతో చైనా దేశం ఇబ్బడి ముబ్బడిగా మన సరుకును కొనుగోలు చేసింది ప్రతి సంవత్సరం 1.50 లక్షల మెట్రిక్





టన్నులు మాత్రమే కొనేది, నిరుడు 2.5 లక్షల మెట్రిక్ టన్నులు కొనడంతో ఇప్పటికీ ఆ దేశం వద్ద నిలువలు పేరుకొన్నాయి. దీంతో ప్రస్తుత సీజన్లో ఆ దేశం మన మార్కెట్లో ఖరీదు చేయలేదు. దేశంలోని ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగ, బీహార్ జార్ఖండ్ తదితర రాష్ట్రాలకు ఇక్కడి నుంచి మిర్చి ఎక్కువగా తరలి వెళ్తుంది. త్వరలోనే చైనా నుంచి ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని అధికారులు, వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. పది కంపెనీలకు పైగా ఇక్కడి నుంచి విదేశాలకు సరుకు ఎగుమతి చేస్తున్నాయి మొత్తం మీద క్వింటాల్ ధర 17 వేల నుంచి 18 వేల మధ్య నిలకడగా ఉంటుందని వ్యాపార అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి దేశంలోనే తేజ మిర్చికి ప్రఖ్యాతిగాంచిన వరంగల్, గుంటూరు, ఖమ్మం మార్కెట్లు ఎక్కువగా విదేశీ ఆర్డర్లపై ఆధారపడ్డాయి. "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్ట్"...

## మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి....

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ క్రింద పాఠశాలల ఎంపిక కోసం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రసిద్ధ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు ద్వారా గుర్తింపు పొంది ఉండాలని, గత 5 సంవత్సరాల్లో 7వ, 10వ తరగతిలో 90 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత, 50 శాతం కంటే అధిక విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. పాఠశాలలకు విశాలమైన గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని అన్నారు.ఆసక్తి, అర్హత కల్గిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సర్టిఫికెట్లతో డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, ఎస్ -34 , కలెక్టరేట్ సముదాయం, వి. వెంకటాయపాలెం, ఖమ్మం కార్యా లయంలో మార్చి 25 లోగా సమర్పించాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కలెక్టర్/చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదవాడి సొంత ఇంటి కల సహకారం

**- ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే పేదవాడి అంత ఇంటి కల సహకారం అవుతుందని అయిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెం గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లబ్ధిదారులు బత్తుల నాగరాజు ఇందిరమ్మ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పూర్తయి గృహప్రవేశ కార్యక్రమానికి ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.... నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. రాబోవు కాలంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు





తుమ్మల నాగేశ్వరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ఆమె ధన్యవాదాలు తెలియజ శారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వీరభద్ర నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకా యలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, నాయకులు కర్రి సత్యనా రాయణ కర్రీ సదా, కర్రి కమలాకర్, మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, రాజ్ బోయిన కోటేశ్వరావు, గూడూరు మాధ వరెడ్డి, మాలోతు రాధాకృష్ణ, గరిమల్ల వెంకటేశ్వరరావు, వంకాయలపాటి పవన్, దొంతు మాధవరావు, కావిటి శ్రీను, మేకతోటి కాంతయ్య, గోగినేని రమేష్, భుఖ్య ప్రసాద్, ఇస్లావత్ వీరన్న, కేలోతు సురేష్ నాయక్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పల్లి కృష్ణ రావుకు సన్మానం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




ప్రపంచ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా విజయ వాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల మహా సభలలో కామేపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫార్మసీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావు కళారత్న పొట్లూరి హరి కృష్ణ గారు, ప్రముఖ బాలసాహితీ వేత్త శ్రీ నారంశెట్టి ఉమామహేశ్వరరావు గార్ల చేతుల మీదుగా సత్కారం అందుకోవడం జరిగింది.ప్రారంభ సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు హాజరయ్యారు.మాతృ భాషలో విద్యా బోధన కనీసం ఆరవ తరగతి వరకూ ఖచ్చితంగా అమలు చేయాలని... అదీ ప్రతీ తెలుగు లోగిలినుండే ఆరంభం కావాలని శ్రీ వెంకయ్య నాయుడు సూచించారు.దాదాపు 400 మంది ప్రతినిధులు హాజరై అంతర్జాతీయ మాతృ భాషా పురస్కారాలు అందుకోవడం జరిగింది.

# అభాగ్యులకు అండగా "అభినవ కెరటం"

**-అనాధలకు ఆసరాగా సేవా కార్యక్రమాలు**
**-ఆపద అంటే నేనున్నా అంటున్న ఏ.వి.పి.సేవాసంస్థ**
**-విద్యతో అసాధ్యాన్ని సుసాధ్యం అని చేసి చూపించిన యువకుడు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



ఈ జీవన పోరాటంలో మెతుకు కొరకు ఆరాటం,ఆకలితో పోరాటం, రోగాలతో జీవితమే చలగాటంగా మారిన ఎందరో పేదలకు అండగా నేనున్నానంటూ తన వంతు సహాయ కార్యక్రమాలు చేయడమే కాకుండా,గ్రామంలోని మరెందరో నిరుపేదల కుటుంబాల పాలిట ఆశా జ్యోతిలా,అభినవ కెరటంలా మారిన ఎక్కిరాల బజారు అనే యువకుడి జీవిత గాథ పై "నేటి దినపత్రిక సూర్య" స్పెషల్ స్టోరీ. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ఎక్కిరాల ప్రసాద్,వెంకట నరసమ్మ దంపతుల కుమారుడు ఎక్కిరాల బజార్.ఆరు నెలల ప్రాయంలో అమ్మని కోల్పోవడమే కాకుండా పసిప్రాయంలో తన ఆలనా పాలనా చూసుకున్న నాయనమ్మతో సహా తండ్రి ని సైతం ఐదేళ్ల వయస్సులోనే కోల్పోతే తన ఆకలి మంటలే ఆశీర్వాదాలుగా మారి ఆర్.సి.యం చర్చి సభ్యులు అక్కున చేర్చుకొని పెద్దకోరుకోండి గ్రామంలో ఓనమాలు నేర్పింది. జేబులో చిల్లు గవ్వలేని ఆ రోజుల్లో హాస్టల్లో తింటూ,ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ సెలవు దినాలలో కాలినడకతో వైరా నుండి స్వగ్రామానికి చేరుకుంటూ పదవ తరగతి పూర్తి చేసిన చరిత్ర అతనిది.రోమన్ కాథలిక్ మిషనరీ,కొంతమంది గ్రామస్తుల సహకారంతో రుద్రంపూర్ లో పాలిటెక్నిక్,జేఎన్టీయూ లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి,ఉద్యోగ వేట సమయంలో 40 రోజులపాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో అరటి పండ్లతో కడుపు నింపుకున్న కన్నీటి గాథ అతనిది.చిన్న వయసులోనే పగవాడికి సైతం రాకూడని కష్టాలను అనుభవించి,కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు అనే గేయాన్ని తన నిజ జీవితంలా మార్చుకొని ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకొని,ఆపద సమయంలో తాను అనుభవించిన వేదన, తన కుటుంబ నేపథ్యం సామాజిక పరిస్థితులు చూసి చలించిన ఆయన తనలా మరొకరు బాధపడకూడదు అనే దృఢ సంకల్పంతో.. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వానికి సాయపడవోయ్ అన్న గురుజాడ కవితను తన ఆచరణలో చూపిస్తూ ఎందరో అభాగ్యుల జీవితంలో వెలుగులో నింపుతున్నాడు బజార్ అనే యువకుడు.తన తల్లిదండ్రుల పేరు మీద ఏ.వి.పి ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ స్థాపించి దాని ద్వారా అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకోవడానికి భయపడుతున్న ఎందరో పేదలకు ఆర్థిక సహాయం చేస్తున్నాడు.కరోనాకాలంలో ఎన్నో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించాడు.గ్రామంలోని శ్రీ వెంకట చలపతి దేవస్థానం ఆలయ అభివృద్ధికి,శ్రీ హరిహర సుత అయ్యప్ప దేవాలయానికి, రామాలయానికే కాకుండా నూతన ఆర్సీఎం చర్చి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చాడు.ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసి సర్వ మతాలు తనకు సమానం అని చాటి చెప్పాడు. క్రీడల్లో నైపుణ్యం చూపెడుతున్న క్రీడాకారులను గుర్తించి క్రీడా సామాగ్రితో పాటు, టీ షర్టులను అందజేశాడు. కుటుంబ సభ్యులంతా అనారోగ్యాలతో బాధపడుతూ పూట గడవడమే కష్టంగా ఉన్న ఈలప్రోలు నరసింహారావు కుటుంబానికి ఆర్థిక సాయం చేసి నేనున్నానంటూ భరోసాను కల్పించాడు.ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ తనని ఆశ్రయించిన మరెందరికో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అసాధ్యం అనుకున్నది సుసాధ్యం అని తన విద్యతో చేసి చూపించి ఎందరో విద్యార్థులకు ఆదర్శప్రాయంగా మారాడు.ఖాళీ కడుపుతో ఊరు వదిలి వెళ్లి ఉన్నత చదువులు చదివి నేడు అదే ఊరులోని ఎందరో నిరుపేదలు కడుపు నింపుతున్న ఎక్కిరాల బజార్ పలువురు నోట శభాష్ అనిపించుకున్నాడు.



# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ప్రయోజనాలు

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్......**

ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకి మంచి ఆదాయంతో పాటు అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రొఫెసర్ ఐ వి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పెనుబల్లి మండలం అగ్రహారం గ్రామంలో శనివారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సంప్రదాయ పంటలు మిర్చి, పత్తి, వరి పంటలు కాకుండా ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకి లాభదాయకమని అన్నారు. ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. ఈ పంటకు కోతులతో సమస్య తక్కువగా ఉంటుందని ప్రకృతి వైపరీత్యాలనుండి తట్టుకుం టుందని అన్నారు. మార్కెట్ సదుపాయం ఉన్న



పంట ఆయిల్ ఫామ్ పంట తెలిపారు. ఆయిల్ ఫామ్ లో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం, నీటి యాజమా న్యం, కలుపు యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ముగ్గు చూపి అధిక ఆదాయాలను పొందా లని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి జి. నగేష్, ఆయిల్ఫెడ్ జిల్లా అధికారి శంకర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి నాగలక్ష్మి, యుగంధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ కృషి

**- ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి కుమార్ , కోటేశ్వరరావు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి లో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి క్యాంప్ కార్యాలయంలో జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అధ్యక్షతన జే.వి.ఆర్ ఓసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ పాల్గొన్నారు.సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి ఫిట్ కమిటీ మార్పు , ఇతర కమిటీలలో నాయకులకు అవకాశం , ఐఎన్టీయూసీ యూనియన్ బలోపేతం కోసం చర్చించారని తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ ఐఎన్టీయూసీ యూనియన్ కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సింగరేణిలో ప్రాతినిధ్య సంఘంగా ఉన్నప్పటికీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో నూతన ఉద్యోగుల రిక్రూట్మెంట్ , డిపెండెంట్ ల వయోపరిమితి పెంపు , ఉద్యోగులకు 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా , కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రాఫిట్ బోనస్ ఇప్పించామని , ఉద్యోగుల సొంత ఇంటి కల , ఆదాయపన్ను రాయితీ ఇతర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం , సింగరేణి యాజమాన్యంతో చర్చించి త్వరలోనే కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.సింగరేణిలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన ఐఎన్టీయూసీ యూనియన్ సిద్ధంగా ఉందని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణిలో రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ యూనియన్ గెలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు నాయకులు సురేష్ , శ్రీధర్ , పొట్టి కిరణ్ , ఐ.వి.రెడ్డి , మురళీకృష్ణ , శ్రీనివాస్ రాము , తిరుమలరావు , రామచందర్ , రమేష్ , ఇక్బాల్ , సుదర్శన్ , రామారావు ,శ్రీనివాస చారి , శ్రీనివాసరావు , అశోక్ , సదానందం , సుదర్శన్ , గణేష్ , వెంకటేశ్వర్లు , షాట్రాక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల కేసులో ముగ్గురి అరెస్ట్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం జిల్లా, కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల కేసును పోలీసులు సమర్థవంతంగా ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన కాపర్ వైర్ ని కూడా స్వాధీనం చేసుకున్నారు.సింగరేణి సీఐ ఎన్. సాగర్ గారు తెలిపిన వివరాల ప్రకారం,తేది 20.02.2026 నాడు కామేపల్లి క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వెళ్తున్న స్కూటీని పోలీసులు నిలిపివేశారు. విచారణలో నిందితుడు వివిధ ప్రాంతాల్లో వరుసగా ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది.విచారణలో నిందితులు కామేపల్లి తో పాటు ఖమ్మం జిల్లా పరిధిలోని కారేపల్లి ఖమ్మం 3 టౌన్, అర్బన్, రూరల్, నేలకొండపల్లి, కొణిజర్ల పోలీస్ స్టేషన్ పరిధుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది.మొత్తంగా 13 దొంగతన కేసుల్లో, సుమారు 19 ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి, అందులోని కాపర్ వైర్ను అపహరించినట్లు పోలీసులు తెలిపారు.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు**

A1: దేవల్ల శ్రీకాంత్ – వృత్తి: సుతారి మేస్త్రి,నివాసం: ప్రస్తుతం పాండురంగాపురం, ఖమ్మం అర్బన్ మండలం. A2: పేంద్ర సురేష్ – వృత్తి: పాత ఇనుము కొట్టు వ్యాపారి, నివాసం: బుర్హాన్పురం, ఖమ్మం. A3: సింగజోగి యాదగిరి – వృత్తి: పాత ఇనుము కొట్టు వ్యాపారి,నివాసం: మామిళ్ల గూడెం, ఖమ్మం.ఈ కేసులలో..సుమారు 100 కిలోల ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్,దొంగతనానికి ఉపయోగించిన స్కూటీ (TG 04 2014)స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఇక ఈ కేసులో సంబంధం ఉన్న ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించామని, వారిలో ఒకరు ఖమ్మంలో, ఇద్దరు హైదరాబాద్లో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.కామేపల్లి కేసులో బీఎన్ఎస్. 303(2), 112, 317(2) దీచీూ సెక్షన్ల కింద, అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన్నాము .ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన కామేపల్లి SI శ్రీకాంత్, పోలీస్ స్టేషన్ సిబ్బందిని, సహకారం అందించిన కారెపల్లి SI గోపి,పోలీస్ స్టేషన్ సిబ్బందిని అధికారులు అభినందించారు. ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ పరికరాలు మరియు కాపర్ వైర్ దొంగతనాలు ప్రజా భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని, ఇలాంటి నేరాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, అలాగే దొంగిలించిన విద్యుత్ సామగ్రిని కొనుగోలు చేసే వారిపైనా చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# చల్లగా చూడయ్యా....

-వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కాలినడకన జమలాపురిలోని శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం
- సామినేని సుజాతకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు






**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మొన్న జరిగిన మధిర మున్సిపల్ ఎన్నిక లలో 22 వార్డు లకు 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోనా ధనికుమార్, కౌన్సిలర్లతో కలిసి శనివారం ఇల్లందరపాడు గ్రామం నుండి జమలాపురం వరకు కాలినడకన జమలాపురంలో వేంచేసి ఉన్న శ్రీ వేంక టేశ్వర స్వామి ని దర్శించుకున్నారు.చైర్మన్ హోదాలో తొలిసారి ఆలయా నికి విచ్చేసిన సామినేని సుజాతకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆహ్వానంపలికారు.ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయక త్వంలో మధిర నియోజకవర్గం సుభిక్షంగా విలసిల్లాలని,సంక్షేమం,అభివృద్ధి ఫలాలతో మధిర నియో జకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,దెందుకూరు మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు..

-ఎంపీఓ షేక్ సబ్నా..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు పరిపాల నపై శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నామని మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్నా శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల వ్యాప్తంగా 98 మంది గ్రామపం చాయతీ వార్డు సభ్యులకు ఈనెల 23 నుండి 27వ తేదీ వరకు అన్నపురెడ్డిపల్లి రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 09:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు వివిధ చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు . మండల వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులు ఈ శిక్షణ తరగతులలో పాల్గొనాలని కోరారు.


# వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం...



**అన్నపురెడ్డిపల్లి/ సూర్య (మేజర్ న్యూస్).** మండల కేంద్రంలో ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదే వి సమేత శ్రీ బాలాజీ వేంక టేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కల్యా ణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని ఆలయ అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో జరిపించారు. కన్యాదాతలుగా ఖమ్మం జిల్లా వేంసూరు మండలం అమ్మపాలెం గ్రామస్తులు కాళ్లూరి జోగారావు కుటుంబీకులు వ్యవహరించారు. అనంతరం వారు భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

-ఎమ్మెల్యే పాయం




**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) -** శివలింగాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశా వర్కర్లతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. శివలింగాపురం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాననిఎమ్మెల్యే హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడుతూ, వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ సునీల్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, పోలమూరి రాజు,సామ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ గణేశ్ రెడ్డి,పాతూరి వెంకన్న, రామ్ రెడ్డి,జీవి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, హరికృష్ణ,జగన్, నిరుడు రాంబాబు, జీవరత్నం ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి భేటీ




**ఖమ్మం (సూర్య బ్యూరో):** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని శనివారం కలిశారు. వీ.వెంకటాయపాలెం వద్ద గల ఐడిఓసికి వెళ్లగా అదనపు కలెక్టర్ పీ. శ్రీనివాసరెడ్డి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో అనుదీప్ దురిశెట్టితో భేటీ అయ్యారు. ఎంపీ నిధుల పనుల పురోగతిపై ఆరా తీశారు. ఇంకా.. కొత్తగా చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు. ఈజీఎస్ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని సూచించారు.

# అంగరంగ వైభవంగా సమ్మక్క-సారక్క అంకమ్మ తల్లి జాతర

- మూడు రోజుల పాటు కన్నుల పండుగగా ఉత్సవాలు..




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మండల పరిధిలో కొమ్మరం భీమ్ కాలని లో వెలసిన శ్రీ సమ్మక్క-సారక్క అంకమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఈ నెల 23 సోమవారం నుండి 26వ తేదీ వరకు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ వారు సర్వం సిద్ధం చేసినారు . నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకల కోసం గ్రామమంతా పండుగ వాతావరణంలో ముస్తాబైంది .ఉత్సవాలను మొదటి రోజు ఫిబ్రవరి 23 మంగళవాయిద్యాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి . అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలతో పాటు గండ దీపారాధన నిర్వహిస్తారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని హారతులు సమర్పిస్తారు.రెండో రోజు భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు, హారతులు ఉంటాయి. సాయంత్రం భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి.మూడో రోజు అమ్మవార్లకు మహా పూజలు, హోమాలు, పొంగళ్ల నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుంది.ముగింపు రోజు ఫిబ్రవరి 26 గురువారం మధ్యాహ్నం 1 గంటకు జాతరలో ప్రధాన ఘట్టమైన "ఎడ్లు" ఇందు కార్యక్రమం నిర్వహిస్తారు.ఆధ్యాత్మిక గురువుల సమక్షంలోఈ మహోత్సవాలు గుడి పూజారి తిరుపతి నాగరాజు స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ వేడుకలకు ఆధ్యాత్మిక గురువులు కూరం రవణ దేవుడమ్మ, ఎదురు నాగిరెడ్డి స్వామి, నాని గురువు చౌదరి, చెరుకుపల్లి శివస్వామి, కాకర్ల గాయత్రి తదితరులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, వసతి, పారిశుధ్యం మరియు భద్రతా ఏర్పాట్లను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పూర్తి చేసేందుకు తగిన ఏర్పాట్లను చేసినారు . పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల ఆశీస్సులు అందుకొని కృపకు పాత్రులు కావాలని కోరినారు .

# మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌పై జిల్లాస్థాయి శిక్షణ



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** జిల్లాలో మీసేవ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడమే లక్ష్యంగా ఐడీఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లాలోని నయాబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసి తక్షణమే పోర్టల్‌కు అప్‌డేట్ చేయవచ్చని వివరించారు.

క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అధికారులు దరఖాస్తుదారుల నివాసానికి వెళ్లి సంబంధిత వివరాలను యాప్‌లో నమోదు చేయడం, జియో–ట్యాగ్‌తో కూడిన లైవ్ ఫోటోలను అప్‌లోడ్ చేయడం వల్ల నకిలీ దరఖాస్తులకు అవకాశం లేకుండా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. భౌతిక ఫైళ్ల కదలిక అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోనే పరిశీలన పూర్తయ్యే విధంగా వ్యవస్థ ఉండటంతో, ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల దరఖాస్తులు త్వరితగతిన ఆమోదం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా సేకరించిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు అనుసంధానమై డేటా తక్షణమే అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని సుమారు 160 మంది జీపీవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, 40 మంది నయాబ్ తహసీల్దార్లు మరియు 15 మంది ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. యాప్ డౌన్‌లోడ్ విధానం, లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు, ఫోటో అప్‌లోడ్, రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై ప్రదర్శనతో కూడిన సమగ్ర అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి, యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మీసేవ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలను వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూ గుల్లగూడెంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**– భక్తిశ్రద్ధలతో ప్రజలు నిర్వహించిన ప్రత్యేక పూజలు**

**– పల్లా రాజనర్సు నేతృత్వంలో ఆలయ నిర్మాణ కార్యక్రమం**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ పరిధిలోని న్యూ గొల్లగూడెం లో శనివారం ఘనంగా దేవాలయ నిర్మాణంతోపాటు కార్యక్రమం జరిగింది. ప్రముఖ సామాజికవేత్త, దైవభక్తి పారాయణుడు పళ్ళరాజునర్సు ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ సంపత్ గణపతి స్వామి వారి దివ్య ప్రతిష్ఠ సంతాన ఆంజనేయస్వామి,ముషికము, బలిపీఠం, ఆలయ విమాన శికరము జీవద్వజస్తంభము ఆలయ నిర్మాణ వేద పండితులు ప్రత్యేక పూజలు చేయడం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యూ గొల్లగూడెం ప్రాంతంలో గల 29,30 డివిజన్ల పరిధిలోని ప్రజలకు సంబంధించిన ఆడపడుచులతోపాటు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను తొలగించారు. దాత పల్లా రాజనర్సు ఎంతో శ్రద్ధ భక్తీ తో ఉదయం 10.31 నిమిషాలకు శ్రీ స్వామి వార్ల ప్రతిష్ఠ న్యూ గొల్లగూడెం లో ఉన్న ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలు తో ఈ యొక్క కార్యక్రమం ఎంతో విజయవంతముగా జరిపించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష,29,30 డివిజన్లోకి చెందిన కార్పొరేటర్లు మల్లోత్రాసాగర్, గుమ్మడిల్లి దర్గయ్య, సిపిఐ నాయకులు, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకురాలు తవ్వా సత్యవాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 6వ బెటాలియన్ పోలీసు క్రీడాకారులు



లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ లో నిర్వహించబడుతున్న 4వ తెలంగాణ పోలీస్ క్రీడ పోటీలలో భాగంగా టీజీఎస్పి రేంజ్ఉ1 నుండి 6వ పటాలం భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు అందుకోవడం జరిగింది . పిసి –894 టి.ప్రణీత్ కరాటే విభాగంలో నాలుగు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకం, ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు. పిసి –881 కె.నవీన్ వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. ఆర్.ఎస్.ఐ కె.క్రాంతికుమార్ ఆర్చరీ విభాగంలో రజత పతకం సాధించారు . హెచ్.సిఉ439 పి.వెంకట వరప్రసాద్, పిసిఉ734 యం.భరత్ చంద్ర, పిసి –917 యన్.రాకేష్ బాస్కెట్ బాల్ విభాగంలో వీరు రజత పతకాలు సాధించారు. పిసి ఉ795 జీ.కల్యాణ్ హ్యాండ్ బాల్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ క్రీడలలో అత్యంత విశేష ప్రతిభ కనబర్చిన 6వ పటాలం పోలీసు క్రీడాకారులను తెలంగాణ స్పెషల్ పోలీసు ఏ.డి.జి.పి సంజయ్ కుమార్ జైన్ అభినందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ సందర్భంగా పటాలపు క్రీడాకారులను కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి అభినందిస్తూ , వారి యొక్క కృషి, పట్టుదల, అంకితభావం ఇతర సిబ్బందికి స్పూర్తిగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి పటాలముకు, తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగం కు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మరియు మానసిక స్థైర్యం పెంపొందుతాయని, విధి నిర్వహణలో క్రీడల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. పటాలపు అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీవాసరావు , హెచ్.అబ్దుల్ రషీద్, కె.శంకర్, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, 6వ బేటాలియన్ సిబ్బంది అందరూ మెడల్ గ్రహీతలను అభినందించారు.




# ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జీ ఎఫ్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాలను అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే , ఇతర విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, సభ్యుడు చిరపంగి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్ జి.మణి మృదుల కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటు నర్సింగ్ హోమ్ లను తనిఖీ చేసిన డిఎం హెచ్ ఓ డాక్టర్ తుకారం రాథోడ్






భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ . తుకారం రాథోడ్ బూర్గంపాడు భద్రాచలం పట్టణాలలోని ప్రైవేట్ నర్సింగ్ హోంలను సైతం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల నిర్వహణాధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రుల్లో అర్హత కలిగిన పరామెడికల్ సిబ్బంది, నర్సింగ్ అధికారులు నమోదు కలిగిన వైద్యులను తప్పనిసరిగా నియమించాలని సూచించారు. ఏవైనా లోపాలు గుర్తించిన పక్షంలో క్లినికల్ ఇష్టబ్లిషమెంట్స్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేద రోగులకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. ప్రతి ఆసుపత్రి ముందు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా చికిత్సల ధరల పట్టిక, విధుల్లో ఉన్న వైద్యుల పేర్ల పట్టిక, అందించే సేవల వివరాల పట్టికలను ప్రదర్శించాలని ఆదేశించారు. అదేవిధంగా, శనివారం డీఎంహెచ్ఓ పల్వంచ నాగారం కాలనీలోని షేక్ రంజాన్ అలీ పీఎంపీ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో క్రింది లోపాలు గుర్తించబడ్డాయి:అర్హతలేని వ్యక్తి క్లినిక్ నిర్వహించడం ఇంజెక్షన్లు, వైద్య ప్రకటన బ్రోచర్లు కలిగి ఉండడం రోగుల కోసం రెండు చెక్క పడకలు ఏర్పాటు చేయడం బీపీ యంత్రం, స్టెతస్కోప్ అందుబాటులో ఉండడం పై అక్రమాల దృష్ట్యా సంబంధిత వ్యక్తికి నోటీసు జారీ చేయబడింది. 6 రోజుల లోపు వివరణ సమర్పించాలని ఆదేశించారు. తదుపరి, డీఎంహెచ్ఓ ఎంపీ బంజారా ఉప కేంద్రాన్ని సందర్శించి అన్ని రికార్డులు, ఐఈసీ మెటీరియల్స్, ఆశాల "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమ సర్వే ఫార్ములను పరిశీలించారు. ఎంపీ బంజారా ఆశా కార్యకర్త శ్రీమతి రాధ సేవలను అభినందించారు. అన్ని ఆశాలు నిర్దేశిత సర్వే ఫార్మాట్‌ను తప్పనిసరిగా నిర్వహించి ప్రతి నెల నివేదికలు సమర్పించడంతో పాటు పురోగతిని సమీక్షించాలని సిబ్బందికి సూచించారు. ఇటీవల ధనలక్ష్మి ఏ యన్ ఎం (స్త్రీ )వారి పదవి విరమణ కార్యక్రమంలో కూడా డీఎంహెచ్ఓ పాల్గొనీ ప్రసాగించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఉప జిల్లా వైద్య అధికారి డా. శ్రీధర్, భద్రాచలం (గిరిజన) ఉప జిల్లా వైద్య అధికారి డా. సైదులు, నర్సాపురం వైద్య అధికారులు, మోహన్ డి పి యం ఓ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యజ్ఞజా స్కూల్లో ఘనంగా సైన్స్ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్

**-ప్రారంభించిన ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు పి ఓ బి. రాహుల్....**

**-సందడి చేసిన భైరవం ఫెమ్ సీని దర్శకులు విజయ్ కనకమేడల...**





భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ): భద్రాచలంలో రాజపేట లోని యజ్ఞజా మోడల్ స్కూల్లో యజ్ఞజా & జాజ్వల స్కూల్ల ఆధ్వర్యంలో సైన్స్ అండ్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రారావు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తో కలసి ప్రారంభించారు.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన సైన్సు నమూనా పరికరాలను కళల రూపాలను తిలకించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి ప్రతిభను ప్రశంసించివారిని అభినందించారు. ఎమ్మెల్యే డా, తెల్లం మాట్లాడుతూ,విద్యార్థులు తార్కికమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, అన్నారు. శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన సైన్స్ ఆవిష్కరణల గురించి తెలుసుకొని వాటికి స్ఫూర్తి పొంది ఏజెన్సీలో విద్యార్థులు అందరూ ప్రజ్ఞతో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ స్కూల్ లో ప్రాథమిక స్థాయి విద్యార్థులు కూడా సైన్స్ నమూనా పరికరాలను తయారు చేసి ప్రదర్శించటమే కాకుండా వివరించడం అబ్బురపరిచ్చిందని అభినందించారు. సైన్సు తోటి పాటు ఇతర సబ్జెక్టులకు సంబంధించి కూడా పిల్లల్లో అవగాహన కలిగించి వాటికి సంబందించి కూడా ప్రదర్శన్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సోషల్ సబ్జెక్టుకి ప్రత్యేక శ్రద్ధ వహించాలని భవిష్యత్తులో విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.యజ్ఞజా పాఠశాల కరస్పాండెంట్ ఉషారాణి సభాధ్యక్షత వహించారు.కార్యక్రమంలో ప్రఖ్యాత సినీ దర్శకులు ఉగ్రం, నాంది, భైరవం సినిమాల ఫెమ్ విజయ్ కనకమెడల హాజరై సందడి చేశారు. తను కూడా పల్లెటూర్లో విద్యను అభ్యసించి ఈ స్థితికి వచ్చామని, పిల్లలందరూ కూడా కష్టపడి తల్లిదండ్రులు చెప్పిన మాట విని ఉన్నత స్థితికి ఎదగాలని వారు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్,భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంచాక్షరయ్య, వల్లూరిపల్లి వంశీకృష్ణ , బిక్కసాని శ్రీనివాస్, ఆదివాసి జాతీయ నాయకులు మడివి నెహ్రూ, వెంకట్ రెడ్డి,వార్డ్ మెంబర్ అనసూయ , వార్డ్ మెంబర్ రాజు, గోల్ల భూపతిరావు చిట్టే లలిత తిరుమల రావు, అతిథులుగా పాల్గొని పిల్లల ప్రతిభను ప్రశాంశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

# సాంత మేనిఫెస్టోను అమలు చేస్తున్న పెండ్యాల రాజు

**- అన్న హరికృష్ణ సహకారం మిన్న**

**- వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పెండాల బ్రదర్స్**



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)- ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు నుండి గెలుపొంది వైస్ చైర్మన్ పదవిని స్వీకరించిన పెండాల రాజు ఆయన సోదరుడు హరికృష్ణ ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. 17 వ వార్డు లో ఆపదలో ఉన్నవారికి ఐదు నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి దిగ్విజయంగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా 17వ వార్డులో గల ఆలూరి ఆదిలక్ష్మి కుమార్తె, జెసిక, లక్ష్మీదేవి రూపు గల ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శనివారం నాడు పెండేల రాజు, పెండల హరికృష్ణ లు ఆదిలక్ష్మి ఇంటికి వెళ్లి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడిశెట్టి రాజు, సయ్యద్ బాబా,జియా, ఆలూరు విజయ్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన మున్సిపల్ సిబ్బంది

**ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)-**

ఇల్లందు మున్సిపల్ కార్మిక విభాగం, మహిళా విభాగం శానిటేషన్ విభాగం,మరియు ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నూతనంగా ఎన్నుకోబడిన మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండెల రాజు నీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ యాకుబ్ షావలి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పలు సమస్యలను మునిసిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. వైస్ చైర్మన్ పెండాల రాజు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పాలకవర్గంతో పాటు సిబ్బంది అందరం ఒక కుటుంబ సభ్యులుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, తదితరులు పాల్గొన్నారు.



# సామ్రాజ్యవాదానికి కొమ్ము కాస్తున్న బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి

**- ప్రపంచ విప్లవాలకు మార్గదర్శి మార్క్స్ ఎంగెల్స్ కమ్యూనిస్ట్ ప్రణాళిక**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- స్థానిక మంచికంటి భవనంలో శనివారం రెడ్ బుక్ డే కార్యక్రమం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ పెట్టుబడిదారి దోపిడి అనే కబంధ హస్తాలలో చిక్కుకున్న ప్రపంచ శ్రామికులకు ఒక దిశ నిర్దేశం చూపినది 178 ఏళ్ల క్రితం కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక అని , దానికి నిదర్శనం ప్రతి ఏటా ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డే గా జరుపుకుంటాం అని వారు అన్నారు. అమెరికా పెట్టుబడిదారులకు , ప్రజావ్యతిరేకశక్తులకు కొమ్ముకాస్తు ప్రపంచ దేశాల మధ్య యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతుంది. ప్రపంచ దేశాల మీద తన ఆధిపత్యం కోసం సుంకాలను విధిస్తూ , తన బెదిరింపులకు లొంగని వారి దేశాల మీద దాడులు చేసి వారిని బంధీలుగా తీసుకొని పోతున్నారు. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను, అలానే ఐక్యరాజ్య సమితిని సైతం లెక్క చేయకుండా తన సామ్రాజ్యవాద వైఖరిని అమెరికా ప్రదర్శిస్తున్నదని వారు అన్నారు. ప్రపంచంలో ఇంత జరుగుతున్నప్పటికీ , మన దేశం మీద అమెరికా సుంకాల దాడి చేస్తున్నప్పటికీ విశ్వగురువుగా చెప్పుకునే భారతదేశ ప్రధాని నోరు విప్పకపోవడం , అమెరికా విధానాలను ప్రోత్సహించడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ మత, ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, భారత ఐక్యతను విచ్ఛిన్నం చేసే శక్తులు, నేడు పాలకులుగా తయారయ్యారని, దేశభక్తితో మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని, నినాదంతో ముందుకు సాగుతున్నామని, ప్రాంతాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య, చిచ్చులు రేపే, వారిని అధికారం నుంచి దించేదాకా, విప్లవ ఉద్యమాలు సృష్టించడానికి కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టో పఠనం ఎంతైనా అవసరం అని వారు అన్నారు.ప్రపంచ చరిత్రలో సామ్రాజ్యవాదాన్ని మట్టి కరిపించి ప్రజా రాజ్యాన్ని ఏర్పాటు చేసిన చరిత్ర సోషలిజానికి ఉందని.నేడు ప్రపంచంలో సోషలిజంకి ఆదరణ పెరుగుతుందని,దీనికి నిదర్శనమే సామ్రాజ్యవాద దేశమైన అమెరికా నడి బొడ్డులో ఉన్న న్యూయార్క్ మేయర్ గా సోషలిస్ట్ భావాలు ఉన్న వ్యక్తి గెలవడం అని అన్నారు. శ్రీలంకలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటైనదని అన్నారు. మార్క్సిస్టు సాహిత్యానికి కూడా ఆదరణ పెరిగిందని సోషలిజానికి భవిష్యత్ లేదు అనేవారికి సొసలిజమే ప్రత్యామాయం అని చెప్పాల్సిన బాధ్యత కమ్యూనిస్టులు, అభ్యుదయ శక్తులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి అన్నవరపు సత్యనారాయణ, కారం పుల్లయ్య, కె బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, కున్సోత్ ధర్మ, ఎస్ఎ నబీ నిమ్మల వెంకన్న, చిరంజీవి నాయుడు, జిలకర పద్మ, దొడ్డాకుల లక్ష్మీ నారాయణ, వీర్ల రమేష్, భూక్యా రమేష్, యాస నరేష్,పాల్గొన్నారు.

# తలసేమియా నివారణకు ముందస్తు పరీక్షలే మార్గం

- ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం
- గర్భిణిలు ముందస్తు పరీక్షల ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చు
- వివాహానికి ముందు పరీక్షల ద్వారా ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చు
- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా అవగాహన ర్యాలీ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారానే తలసేమియా వ్యాధిని నివారించడం సాధ్యమవుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిపై ఖమ్మంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పాత బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. ఈ ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ ప్రతినిధులు, వైద్యులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహానా బేగం మాట్లాడుతూ... తలసేమియా అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని, ఇది క్యారియర్ స్టేజ్‌లో ఉన్నప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు. పిల్లల్లో ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్ర రక్తహీనత, జాండిస్ వంటి సమస్యలు తలెత్తుతాయని, అస్తమానం రక్తం ఎక్కించడం వల్ల వారి జీవితకాలం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్‌బీ ఎలక్ట్రోఫ్రోరసిస్ (హెచ్‌బి ఎ--2) పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చన్నారు. ముఖ్యంగా గర్భిణిలు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తలసేమియా బాధితులను జబ్బు పడిన వారుగా కాకుండా 'క్లినికల్లీ ఛాలెంజ్డ్' వ్యక్తులుగా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఏఐ, రోబోటిక్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ జీన్ ఎడిటింగ్ ద్వారా భవిష్యత్తులో ఈ వ్యాధిని పూర్తిగా నయంచేసే అవకాశం ఉందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితుల వెనుక ఉండి నడిపిస్తున్న తల్లిదండ్రులను ఆయన 'సైలెంట్ హీరోస్'గా అభివర్ణించారు. రక్తదానం చేయడం ద్వారా ఈ పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్ కార్యదర్శి డాక్టర్ సాయి భార్గవ్ మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు తరచుగా రక్త మార్పిడి అవసరమని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. వివాహం చేసుకోబోయే వారు ముందస్తుగా క్యారియర్ పరీక్షలు చేయించుకుంటే, తర్వాతి తరానికి ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులతో కలిసి తలసేమియా రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తలసేమియా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, డాక్టర్ నరేష్, ప్రముఖులు మమత, అనురాధ, సంస్థ ప్రతినిధులు పి.పావని, ఉదయభాస్కర్, రవిచందర్, వంశీ కిరిటి, రక్తదాతలు వంశీ, నవీన్, చిన్నారులు, తల్లిదండ్రులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి







స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు పూర్తి

**-జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పత్రాలు అందచేత**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు ఖమ్మంలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్ర భవనంలో ఐదు రోజులు పాలన వ్యవస్థ గురించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు పూర్తి చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతులు మీదుగా ట్రైనింగ్ పూర్తి చేసిన సర్పంచులకు పత్రాలను అందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రైనింగు సంతోషం కలిగించిందని గ్రామ సర్పంచ్ లు అన్నారు.ఈ కార్యక్రమంలో మండలం లోని గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచవ్యాప్తంగా కవలల దినోత్సవం

**-అక్క చెల్లెలు ఇద్దరూ ఇద్దరే...సేమ్ టూ సేమ్**

**-సమాజంలో ఆకర్షణగా నిలుస్తున్న ట్విన్స్**

**-దేవుడు మాకిచ్చిన బహుమానం ఇద్దరు అమ్మాయిలు**








**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దినోత్సవం వెనుక ఓ కథ.. పోలెండ్ దేశం లో ట్వాన్స్ బెర్గ్ గ్రామం లో మోజన్, అరఫకల్వల్స్ కార్ప్ అనే ఇద్దరు కవలలు ఉండే వారు.వీరిద్దరూ ఒకే రకమైన వ్యాధితో బాధపడుతూ ఒకే రోజు తుదిశ్వాస విడిచారు.వారి పై అభిమానంతో 1976 ఫిబ్రవరి 22న తొలిసారిగా ఆ దేశస్తులు కవలల దినోత్సవం నిర్వహించారు. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా కవలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. కవలలు అంటే ఒకే కాన్పులో ఇద్దరు పిల్లలు లేదా అంత కంటే ఎక్కువ పుట్టడం వాళ్లు ఒక ఆడ, ఒక మగ కావచ్చు. కవలలు అందరికీ పుట్టరు కావాల నుకుంటే పుట్టరు అందరూ దంపతులకు ఇది సాధ్యం కాదు,కొందరికే సాధ్యం.ఆ దంపతులే నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో గోపి.ఉపేందర్ - నాగలక్ష్మి గర్భాన 13 సంవత్సరాల క్రితం జన్మించిన పిల్లలు "వర్షిణి" హర్షిణి" ఇద్దరు కవలలు, కవలల దినోత్సవం సందర్భంగా సూర్య ప్రతినిధి కుటుంబంతో ముచ్చటించిన అప్పుడుతండ్రి గోపి ఉపేందర్ రావు మాటాడుతూ...ధరించే దుస్తులు,వేసుకునే చెప్పులు చివరకు తినే పదార్థాలలో కూడా రాజీపడరు.ఒకరిని వదిలి మరొకరు ఉండలేరు.ఏది తిన్నా ఏది కొన్న ఒకే రకమైనవి కొనాల్సిందే... పొరపాటున మార్చితేస్తే, పెద్ద గొడవే చేస్తారని, ఇద్దరు మంచిగా యాక్టివ్ గా వుంటారని, నేలకొండపల్లి మండలంలోని అనంత నగర్ గ్రామంలో ప్రభుత్వ గురుకుల పాంశాలలో 7వ తరగతి చదువుతున్నారని, చదువులో క్లాసులో మొదటి స్థానం అని చెప్పారు.మొదటి స్థానం కోసం ఇద్దరు పోటీ పడతారని తెలియజేశారు. మంచి జ్ఞాపక శక్తి,జ్ఞానం కలిగిన పిల్లలని సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి ఏటా తల్లిదం డ్రులు ఫిబ్రవరి 22న కవలల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. దేవుడు మాకిచ్చిన ఈ ఇద్దరు అమ్మాయిలు గొప్ప బహుమానమని సంతోషిస్తున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు...

**- మృతిచెందిన బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సాయం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరిఉఊమండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగంపల్లి గ్రామానికి చెందిన మెట్టెల రవి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మృతి చెందిన కుటుంబానికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. ఆధ్వర్యంలో కుటుంబానికి శుక్రవారం ఉదయం నగదు అందజేశారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రవి పని చేస్తూ అకాల మృతి చెందటం బాధాకరంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రవి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథపల్లి గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు, గన్యా నాయక్,బావూ సింగ్ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు అజ్మీర నారాయణ కాంచనీ



వెంకన్న,మల్లికార్జున్, ఎస్ కే సొందు,గోవర్ధన్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి యువత క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలి..

**- సీఎం కప్ -26 ఫైనల్స్, ఫ్రెండ్స్ కప్ టోర్నీని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**- కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి జోష్ నింపిన రామసహాయం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నేటితరం యువత, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ఆసక్తి చూపాలని, గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ కళాశాల మైదానంలో సీఎం కప్ -26 ఆర్చరీ, బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలను, అంతకుముందు సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ కప్ - 26 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఎంచుకున్న క్రీడలో ముమ్మర సాధన చేయాలని, ఉత్తమ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ.. అనేక చర్యలు చేపట్టారని, ఖమ్మంలో



సింథటిక్ కోర్టు సిద్ధం కాబోతోందని తెలిపారు.

**నాకు క్రీడలంటే ఇష్టం..: ఎంపీ**

గతంలో తాను అథ్లెటిక్స్ లో, క్రికెట్ లో, బ్యాడ్మింటన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడాంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘురాం రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో..: డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఏసీపీ వెంకట్రావ్, రవి మారుత్, సారంగపాణి, కమర్తపు మురళి, కొప్పుల





చంద్రశేఖర్, సిరిపురపు సుదర్శన్, ఉమ్మినేని కృష్ణ, మురళి, సాంబమూర్తి, పలువురు కోచ్ లు, పీఈటిలు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్స్ రాగ్గి వైర్ల దొంగించిలిచిన ముగ్గురు అరెస్ట్...

**-సింగరేణి-కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల కేసును పోలీసులు ఛేదించారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు.సింగరేణి సీఐ ఎన్.సాగర్ కేసు వివరాలు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటఫిబ్రవరి 21ఊకామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల కేసును పోలీసులు ఛేదించారు.ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. సింగరేణి సీఐ ఎన్.సాగర్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 20న కామేపల్లి క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వెళ్తున్న స్కూటీని ఆపి పోలీసులు ప్రశ్నించారు. విచారణలో నిందితులు కామేపల్లి మండలంతో పాటు ఖమ్మం జిల్లా పరిధిలోని కారేపల్లి, ఖమ్మం 3 టౌన్,



అర్బన్, రూరల్, నేలకొండపల్లి, కొణిజర్ల పోలీస్ స్టేషన్ పరిధుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. నిందితులు మొత్తం 13 దొంగతనం కేసుల్లో సుమారు 19 ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్‌ను అపహరించినట్లు సీఐ తెలిపారు. దేవల్ల శ్రీకాంత్,పాండురంగాపురం,ఖమ్మం అర్బన్ మండలం.పాత ఇనుప కొట్టు యజమానులు పేంద్ర సురేష్,బుర్హాన్‌పురం,ఖమ్మం. సింగజోగి యాదగిరి, మామిళ్లగూడెం,ఖమ్మంను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

# "స్టార్ ఎస్ ఎస్ వాటర్ ప్లాంట్"ను ప్రారంభించిన

## సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 21ఊసింగరేణి గ్రామానికి చెందిన ఉడతల సంపత్ - సరిత ల నూతన వాటర్ ప్లాంట్ "స్టార్ ఎస్ ఎస్ వాటర్ ప్లాంట్ "నీ స్థానిక సర్పంచ్ మేదరి టటోనీఊ వీర ప్రతాప్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ నూతన బిజినెస్ ఘనంగా కొనసాగాలని మంచి లాభాలతో ముందుకు వెళ్ళాలి,అని కారేపల్లి గ్రామ ప్రజలకు నాణ్యత నీటిని సరఫరా చేయాలని కోరుకుంటూ ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి,మాజీ వార్డు మెంబర్ గంగరబోయిన సత్యం,పాలిక వీరస్వామి,పేర్ని వెంకటేశ్వర్లు,రవి కిరాణా,స్థానికులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సింగరేణి మండల కేంద్రంలో శ్రీ సంతు సేవాలాల్ 287వజయంతిని

# ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 21ఊతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం బంజారాల ఆరాధ్య దైవం,అఖండ బాల బ్రహ్మచారి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు సింగరేణి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు.శనివారం స్థానిక ఐకెపి కార్యాలయం పక్కన మండల తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో బోగ్ బండారో,సేవాలాల్ 287వ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,అదనపు



కలెక్టర్ శ్రీజ,లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి, ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడి తమ హక్కులను సాధించుకున్న గొప్ప గొప్ప నాయకుడు సంతు సేవాలాల్. సంఘసంస్కర్త సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.నిజాయితీ శ్రమ సేవా భవాని కలిగి జాతి ఐక్యతను ఉన్నత లక్ష్యాల వైపు యువత పయనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు బానోత్ హిరాలాల్,సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ,మాజీ జెడ్పిటిసి బానోత్ దేవ్లా,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస రావు, మహిళా



నాయకురాలు పగడాల మంజుల,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,సీఐ సాగర్,ఎస్సై బైరు గోపి వివిధ శాఖల అధికారులతో పాటు,41 గ్రామ పంచాయతీల సర్పంచులు,పార్టీల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.